నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 5 జూన్ 2025







## సోలార్ రూఫ్ టాప్‌పై

# అవగాహన కార్యక్రమాలు చేపట్టండి

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా రాయితీతో సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవడం పై మరింత అవగాహన కల్పించడంతో పాటు వీటి ఏర్పాటుకు మండల,గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో, నెడ్ క్యాప్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు సంబంధించి ట్రాన్స్ కో, నెడ్ క్యాప్, జిల్లా పరిషత్, రెస్కో, డిఆర్డిఏ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి రెండవ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ తో ఇంటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్ ను తిరిగి గ్రిడ్ కు అమ్ముకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చునని, ఈ విషయం పై అవగాహన ఉన్నప్పటికీ మొదట మొత్తం నగదును చెల్లించి తరువాత ప్రభుత్వం రాయితీ పొందే అంశం పై వినియోగదారులకు ఉన్న సందేహాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసేందుకు మండల, గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి కమిటీలో డిఆర్డిఏ ఏపిఓ లు, ట్రాన్స్ కో ఏ ఈ లు, బ్యాంకర్లు ఒక కమిటీ గా ఏర్పాటు కావాలని, అలాగే గ్రామ స్థాయిలో కూడా సచివాలయ సిబ్బంది డిఆర్డిఏ, మెప్మా వారి సిబ్బందితో సంబంధిత బ్యాంకుల అధికారులతో కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు వ్యక్తిగతంగా కమిటీ

మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన

# మొదటి వ్యక్తి వైఎస్ జగన్

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**
**- శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మొదటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పోటీ చేయుటకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబునాయుడు. నన్ను గెలిపించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు మొదటగా కృతజ్ఞతలు తెలిపారు. నందమూరి తారకరామారావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ సీనియర్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మొదటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, తండ్రి శవాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేసిన

02 పేజీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ముత్యపు పందిరి వాహనంపై భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు స్వామివారి వాహన సేవ ప్రారంభమైంది. నిత్య అలంకార ప్రియుడైన శ్రీవారు పూటకొక అలంకారంలో దేదీప్యమానంగా వెలిగిపోతుంటారు. మనస్సుకు

## ముత్యపు పందిరి వాహనంపై శ్రీ గోవిందుని అభయం

ఆహ్లాదాన్ని కలిగించే ముత్యపుపందిరిపై భక్తులను చల్లగా ఆశీర్వదిస్తారు. జ్యోతిషశాస్త్రం ముత్యాన్ని చంద్రునికి ప్రతీకగా చెబుతోంది. సముద్రం మనకు ప్రసాదించిన మేలివస్తువుల్లో ముత్యం ఒకటి. చల్లని ముత్యాల కింద నిలిచిన స్వామి వారి దర్శనం తాపత్ర యాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూరుస్తుంది. వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, డిప్యూటీ ఈఓ విఆర్. శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఏవీఎస్వో మోహన్‌రెడ్డి, అధికారులు, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# "నేటి దినపత్రిక" "సూర్య" కథనానికి స్పందన

**- రూ.కోట్ల విలువైన ఆక్రమిత ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**
**- ప్రభుత్వ భూములను కాపాడిన రెవెన్యూ అధికారులు**
**- రెవెన్యూ అధికారులను అభినందించిన రైతులు**

**ఓజిలి, మేజర్‌న్యూస్ :** కోట్లు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ అనే కథనం నేటి దినపత్రిక సూర్య దినపత్రికలో ప్రచురితమైంది ఈ కథనానికి ఓజిలి తాసిల్దార్ పద్మావతి ఆదేశాల మేరకు ఆరిమేను పాడు వీఆర్వో తిరుపాల్ మంగళవారం కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

మిగతా 2లో


సూర్య

02 Jun 2025 - Page 1

కోట్లు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ






# జిఎస్‌టి మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి రావాల్సి జి ఎస్ టి మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని సంబంధిత కమర్షియల్ టాక్స్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మిని ఛాంబర్ నందు వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగి వున్న ప్రభుత్వానికి రావాల్సిన జిఎస్టి మొండి బకాయిలను త్వరితగతిన నిబంధనల మేరకు వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసూలు ప్రక్రియను జిల్లా అధికారులతో సమన్వయ పరుచుకొని ముందుకు వెళ్లాలన్నారు.

మిగతా 2

## "నేటి దినపత్రిక" "సూర్య" కథనానికి స్పందన

మొదటిపేజీ తరువాయి....

చేసి ఆక్రమణ జరిగిన భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో తిరుపాల్ మాట్లాడుతూ ఆక్రమిత భూముల్లో ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందని ఈ ప్రభుత్వ భూములు ఎవరైనా ప్రవేశించిన ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ప్రభుత్వ భూముల ఆక్రమించడం చట్టరిత నేరమని హెచ్చరించారు.

-హెచ్చరిక బోర్డుల్లో భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు : వీఆర్వో తిరుపాల్

ఓజిలి మండలం లోని ఆరిమేను పాడు గ్రామంలో మొలకలపాడు సర్వే నంబర్ 2లో దాదాపు 60 ఎకరాలు మేత పోరంబోకు భూములను కొంతమంది ఆక్రమించడంపై పత్రికల కథనాలు రావడంతో విఆర్ఓ తిరుపాల్ ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆక్రమణ గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నాడు. ఈ సందర్భంగా వీఆర్వో తిరుపాల్ మాట్లాడుతూ ఆరిమేను పాడు మొలకలపాడు సర్వే నంబర్ 2 లోని ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే ప్రభుత్వ భూములు ఎవరైనా బోర్డులను తొలగించిన క్రిమినల్ కేసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని స్థలాలు ఎవరు ప్రవేశించరాదని హెచ్చరిక బోర్డులు తొలగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**-" నేటి దినపత్రిక సూర్య" ను అభినందించిన గ్రామస్తులు, రైతులు**

సుమారు 60 ఎకరాల్లో పచ్చ గడ్డిని మేస్తూ వస్తున్న ఆ పశువులు ఆ అదృష్టానికి దూరమయ్యాయి. అక్కడే మేస్తూ సేద తీరుతూ.కుంటల్లో ఈదుతూపశువులు పరుగులు తీసే ప్రదేశం నేడు కనుమరుగు అవుతున్నాయి అని ఆరిమేను పాడు గ్రామంలో మొలకలపాడు సర్వే నంబర్ 2లో దాదాపు 60 ఎకరాలు మేత పోరంబోకు భూములను కొంతమంది అక్రమార్కుల ఆక్రమించేసి మూగజీవాలకు ఇబ్బంది కలగ చేస్తున్నారని నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి సంప్రదించగా వారు పత్రికలో ప్రచురించగా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వాస్తవ కథనాలు మళ్ళీ రాస్తూ పేదలకు ఉన్నంత అండగా నిలవాలని రైతుల గ్రామస్తులు కోరారు.

## అవగాహన కార్యక్రమాలు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి....

వారు మాట్లాడి వారికి అవసరమైన ఋణ సహాయం నిమిత్తం సంఘాల లోని మహిళలకు స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ ల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టడంలో భాగంగా మొదట కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవకాశమున్న మేర సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అన్ని శాఖల జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎస్ ఈ ఇస్మాయిల్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ గయాజ్, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, డి పి ఓ సుధాకర్ రావు,రెస్కో ఎండి సోమ శేఖర్, కమిటీ సభ్యులు బంగారుపాలెం జెడ్ పి టి సి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన వసూలు చేయాలి

మొదటిపేజీ తరువాయి....

వారికి కావలసిన సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. త్వరలో అందరూ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ జాన్ స్టివెన్సన్, డిప్యూటీ కమీషనర్ విజయ భాస్కర్, అసిస్టెంట్ కమీషనర్లు. శ్రీనివాసులు నాయుడు, రవి కుమార్, మల్లిఖార్జున, నూర్ జాన్, రేణుక, పద్మావతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**- కాంగ్రెస్ నేత తలపా దామోదర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమీక్షా సమావేశం తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన శ్రీకాళహస్తి నియోజకవర్గం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ కార్యక్రమలు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసికట్టుగా సమస్యలపై పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేద బడుగు బలహీన వర్గాలు వారు అభివృద్ధి చెందాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈనాడు భారతదేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందంటే నాడు కాంగ్రెస్ పార్టీ చేపట్టినటు వంటి విధి విధానాలేనని, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షుడు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంటోనీ,కరీముల్లా,పఠాన్ అల్తాఫ్,షేక్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వ్యక్తి వైఎస్ జగన్

మొదటిపేజీ తరువాయి....

వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రంలో ప్రజలు అవకాశం ఇస్తే ప్రజలు రక్తం తాగడమే కాకుండా దౌర్జన్యాలు దాడులు ప్రజలు ఆస్తులు లాక్కుని దగా చేసిన మీరు వెన్నుపోటు దినం కార్యక్రమం చేపట్టడం విడ్డురంగా ఉందని వెల్లడించారు. అటు రాష్ట్రంలో ఇటు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఏడాది కాలంగా ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఎంతో లోటు బడ్జెట్ ఉన్నా కూడా నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ దని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలను తీసుకువచ్చి నియోజక వర్గాన్ని పారిశ్రామికంగా, విద్యాపరంగా, వ్యాపార పరంగా, వ్యవసాయ పరంగా అభివృద్ధి పరుస్తూ ప్రజలకు సుభిక్షపాలన అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేరం ధనంజయలు నాయుడు.



దశరదాచారి. గాలి చలపతి నాయుడు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు పార్టీ అధ్యక్షులు. కార్యదర్శులు జి విజయ్ కుమార్. పి నాగరాజు నాయుడు. ఆర్ ముని రాజా నాయుడు. కన్నలి ప్రతాప్ రెడ్డి. రంగినేని చెంచయ్య నాయుడు. బొల్లినేని జగన్నాథం నాయుడు. నాగమల్లి దుర్గాప్రసాద్. ఎన్ వినయ్ కుమార్. కామేష్ యాదవ్. పేట బాలాజీ. గాలి చలపతి నాయుడు. ఎం సుబ్బయ్య. జి గోపి. బాలాజీ రెడ్డి. ఖాదర్. ఆర్ముగం. ఆవుల సుమతి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వెన్నుపోటు అలవాటు చేసింది చంద్రబాబే

**-మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు అలవాటు చేసింది చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలో నిర్వహించిన వెన్నుపోటు దినో త్సవ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం మోస పూరిత హామీలను నిరసిస్తూ వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి చేపట్టారు. ముందుగా పాత బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్, రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుండి తహశీ ల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ రాజేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మున్సిపల్



చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి,పెళ్లకూరు జెడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,పెళ్ళకూరు ఎంపిపి శేఖర్ రెడ్డి, ఓజిలి ఎంపిపి గడ్డం అరుణా రెడ్డి,నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా భవాని శంకర్ రెడ్డి,మాజీ ఎ ఎం సి చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి,సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.షబ్బీర్,వైసీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ,మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,పాలేటి నాగార్జున,దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,కావేరి పాకం అశోక్ కుమార్,సరిత,కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,వైసీపీ నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి,మునస్వామి నాయుడు,గంధవల్లి సిద్దయ్య,షేక్ రహంతుల్లా,పేర్నాటి రాహుల్,నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,ముత్యాల రెడ్డి,చెందేటి వెంకటేశ్వర్లు,జెట్టి వేణు యాదవ్, మేనకూరు చంద్ర,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను అంగన్వాడీలు జయప్రదం చేయాలి

కుప్పం, మేజర్ న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని జూలై 9న జరిగే సమ్మెను అంగన్వాడి లందరూ పాల్గొని జయప్రదం చేయాలని బుధవారం కుప్పం అంగన్వాడీల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ సంస్థాగతం చేయాలని అంగన్వాఇడీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. అంగనవాడి సెంటర్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి అంగన్వాడీలకు వేతనాలు పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణలో లాగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ గా మార్చే జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి, అన్ని రకాల యాప్ లను రద్దు చేసి ఒకే యాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి అందరికీ సూపర్వైజర్ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ సీనియర్ నాయకురాలు ప్రమీల,ప్రాజెక్టు కార్యదర్శి సరళ నాయకులు కస్తూరి, మునిరత్న, అనిత, భారతి, కృష్ణవేణి, లక్ష్మి, నందిని, లావణ్య, కాంచన లతోపాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.



## రైతులు వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ రూపంలో అందించే వేరుశనగకాయ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని వెదురుకుప్పం వ్యవసాయాధికారిని వనిత కోరారు. గురువారం నుండి రైతులకు మండలంలోని పలు సచివాలయాల్లో వేరుశెనగ కాయ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వెదురు కుప్పం, కొమరగుంట, మాంబేడు, ఆళ్ల మడుగు, తిరుమలయ్య పల్లి, నల్ల వెంగనపల్లి, జక్కిదన సచివాలయం కేంద్రాల్లో సంబంధిత రైతులు సేవా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకోదలచిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్కు లింక్ అయిన ఫోన్ నెంబరు తీసుకొని



రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా పచ్చికాపలం, బొమ్మైపల్లి, బ్రాహ్మణపల్లి, పాత గుంట, పెరుమాళ్ళపల్లి, రైతు సేవా కేంద్రాల్లో జూన్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కే సిక్స్ రకం వేరుశనగకాయ విత్తనాలు రైతులకు సబ్సిడీ పోను 30 కేజీలకు 1674 రూపాయలు, నారాయణ 30 కేజీల కు సబ్సిడీ పోను 1710 రూపాయలు రైతులు చెల్లించవలసి ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## ఎమ్మెల్యే పాశింకు మాజీ జెడ్పీటీసీ దువ్వూరు భారతమ్మ సన్మానం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గూడూరులో నిర్వహించిన అంబరాన్నంటిన ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ జన్మదిన సంబరాలలో చిట్టమూరు మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రగతిని పునర్జీవింప చేయడం సునీలన్నకే సాధ్యమని, ఎమ్మెల్యే లాంటి లెజెండరీ నాయకుడు ఉండడం గూడూరు నియోజకవర్గ ప్రజల అదృష్టమన్న ఆమె పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి,పట్టుదల,అంకితభావం ఉన్న గొప్ప నాయకుడైన సునీలన్న పాలన దక్షత స్ఫూర్తిదాయకమన్నారు. ఆత్మీయులు,ఆప్తులైన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జీవితకాలం సుఖ సంతోషాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు కూడా మేజర్ న్యూస్ కి తెలిపారు. ఆమెతోపాటు మండల యువ నాయకులు దువ్వూరు సాయి మౌలి రెడ్డి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆమాసకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత భువన్ కుమార్ రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా బుధవారం అమాస రాజశేఖర్ రెడ్డి చిత్తూరులోని ఆ బ్యాంకు కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమాస రాజశేఖర్ రెడ్డిని తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమాస రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో సహకార కేంద్ర బ్యాంకు రైతులకు వ్యవసాయ రుణాలను ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో చిత్తూరు సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రుణాలు విరివిగా అందజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అమాస రాజశేఖర్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని భువన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అమాస రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ బాబు యాదవ్ కూడా ఉన్నారు.

## నేటి నుంచి వేరుశనగ విత్తనాలు పంపిణీ



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** వేరుశనగ విత్తనాలు ఈనెల 5 నుంచి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని జ్యోతమ్మ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల నందు వేరుసెనగ కాయలు కావాల్సిన రైతులు వారి పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 5న గడ్డంవారిపల్లి, 6న దుర్గ సముద్రం, చారాల ,ఏ కొత్తకోట, కాగతి, కాటి పేరి, లధిగం, పందిళ్ళపల్లి, 8న చౌడేపల్లి, పరికిదొన, 9న కొండా మరి, వెంగళపల్లి ,10న చింతమాకులపల్లి, దిగువపల్లి రైతు సేవ కేంద్రాల నందు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. మండలానికి 1059 క్వింటాళ్లు వేరుసెనగ విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 30 కిలోల బస్తా 40% సబ్సిడీ పోను రూ. 1674లు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పంట సాగు చేసే రైతులు మాత్రమే విత్తనకాయలు తీసుకోవాలని కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు ,వారి ఫోన్ నంబర్ రైతుసేవ కేంద్రాలకు తీసుకుని నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు.

## ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ ముక్తభారత్ ర్యాలీ



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ ముక్తభారత్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి పవన్ కుమార్ ప్రసంగిస్తూ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహ వ్యాధి, మద్యం సేవించడం, పొగ తాగడం వంటి వారిని గుర్తించి వారికి క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అనుమానితులను క్షయ పరీక్షలు చేయించి నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో యోగాంధ్ర ఉత్సవాలు

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ కళాశాలలో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే యోగాసనాలు



చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ యోగేంద్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము యోగా వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన

**- టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో శరవేగంగా ముందుకు దూసుకెళ్తోందని టిడిపి నేత, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ పి భువన్ కుమార్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి భువన్ కుమార్ రెడ్డితో పాటు టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ బాబు యాదవ్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల ప్రజలు విసుగుతుంది టిడిపి జనసేన బిజెపి పార్టీలకు ప్రజలు పట్టం కట్టి ఏడాది పూర్తయింది అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెంది భూ కబ్జాలు దౌర్జన్యాలు హత్యలతో రాష్ట్రం అట్టుడికి పోయిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రమని రంగాల్లో అభివృద్ధి చెందుతొందని, ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. చంద్రబాబుకు తిరుపతితో ఎంతో విడదీయరాణి బంధం ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి తిరుపతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, సోమశేఖర్, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినంలో నిరసన

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పూతలపట్టు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత ఇంచార్జ్ డాక్టర్.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగిన నిరసన కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని మొదట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్నికి పూలమాలలు వేసి అక్కడ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అనైతికంగా జరుగుతున్నటువంటి పాలన అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కాకుండా కూటమి పార్టీల రెడ్బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలోని పలు వర్గాల మీద పార్టీల నాయకుల మీద అనైతికంగా కేసులు బనాయిస్తూ



ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా సాగిస్తున్న పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి బంగారుపాల్యం జాతీయ రహదారి మీదుగా ర్యాలీగా వెళ్లి మండల తాసిల్దార్‌కి ఈ అనైతిక కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మెమోరాండాన్ని అందించారు. కార్యక్రమంలో. ఎక్స్ ఎమ్మెల్యే లలితా థామస్, ఐదు మండలాల కన్వీనర్లు రామచంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, హరి రెడ్డి, బుజ్జి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి అధ్యక్షుడు, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్. ఎంపీపీ అమరావతి, రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగ నాయకులు, జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు మనోహర్. ప్రకాష్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పాలాక్షి రెడ్డి.. మహేంద్ర నియోజకవర్గ డాక్టర్ల, ఎస్సీ సెల్, స్టూడెంట్ విభాగం, యువత, రైతు, బూత్ కమిటీ విభాగాల అధ్యక్షులు మణిరాజ్ రామచంద్ర హరి ప్రసాద్ తేజ రెడ్డి మరియు. మండలఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు బంగారు పాల్యం మండల యూత్ అధ్యక్షుడు గజేంద్ర, ఐదు మండలంలోని వైఎస్ఆర్సిపి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోవర్ స్కాట్ లీడర్, రేంజర్ లీడర్ యూనిట్లను రెన్యూవల్‌కు అవకాశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన రోవర్ స్కాట్ లీడర్లు, రేంజర్ టీం లీడర్లు తమ యూనిట్లను రెన్యూవల్ చేసుకోవాలని భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్ ఒక ప్రకటనలో కోరారు. గతంలో జిల్లా పరిధిలోని రోవర్ స్కాట్ లీడర్, రేంజరు లీడరుగా శిక్షణ పొంది, రెన్యూవల్ చేసుకోకపోయినా, ప్రస్తుతం వారి సర్టిఫికెట్లు,యూనిట్ సభ్యుల వివరాలను రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు వాట్సాప్ నం. 9666223796 కు పంపాలని కోరారు. కావున యూనిట్లు రెన్యూవల్ చేసుకునే అవకాశాన్ని వియోగించు కోవాలన్నారు. అట్లు రెన్యూవల్ చేసుకున్న రోవర్లు, రేంజర్లను మాత్రమే ప్రముఖ ఆలయాలలో సేవలకు అవకాశం కల్పిస్తారని చెప్పారు

## డాక్టర్ గోపీనాథ్ సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న వైద్య అధికారి డాక్టర్ గోపీనాథ్ సేవలు మరో లేవని డాక్టర్ శృతి భాగ్యం అన్నారు. కార్వేటి నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధి, కారిగా పనిచేస్తూ బదిలీపై కార్వే తిరుపతి రుయా ఆసుపత్రి బదిలీపై వెళ్లడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం గోపీనాథ్ మాట్లాడుతూ రోగులకు సేవ అందించడమే ముఖ్య లక్ష్మన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శృతి దివ్య సిబ్బంది పాల్గొన్నారు.



## మహోన్నతమైన రోజును స్వాగతిస్తూ పండగ జరుపుకున్న కూటమి నాయకులు



**పుంగనూరు మేజర్‌న్యూస్:** సరిగ్గా ఏడాది క్రితం నియంత పరిపాలనను మట్టిలో కరిపించి రామరాజ్య పరిపాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రీకారం చుట్టారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన శుభ తరుణాన్ని మరొక్కసారి గుర్తు చేసుకుంటూ ఆ మహోన్నతమైన రోజును మళ్లీ స్వాగతిస్తూ టిడిపి జనసేన పార్టీ నాయకులు ఎన్.వి.ఆర్ ట్రస్ట్ వేణుగోపాల్ రెడ్డి శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. దేశానికి సింధూరం సమాజానికి శుభ మంగళకారిణులైన మహిళా తల్లుల తో వాడవాడలా రంగురంగుల రంగవల్లుల వేడుకలు నిర్వహించారు. పుంగనూరు టౌన్ ధోభీ కాలనీ పూజ గాని పల్లి నెక్కుంది, చదళ్ల గ్రామాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించి విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరూపాక్షి మాట్లాడుతూ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి వైసీపీ పార్టీ మాత్రమేనని వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించడంపై వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధం మెగా డీఎస్సీ అన్నక్యాంటీన్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ అన్న క్యాంటీన్లు పింఛన్ల పెంపు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి నారాయణ రెడ్డి నరేష్ రాయల్ చైతన్య రాయల్ పాముల హరి చిన్నా బాలాజీ నాయక్ హరి నాయక్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో...

# ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలి

### - తాగునీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, మౌలిక వసతుల పై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం నిర్వహించాలని, సచివాలయ పరిధిలో చెత్త సేకరణ పై శ్యానిటరీ ఇన్స్పెక్టర్ల సంతకంతో నివేదికలు తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన ప్రదేశాల గోడలపై పోస్టర్ లను అతికించరాదని, ఇప్పటికే ఉన్న పోస్టర్ లను తొలగించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లను సమర్థవంతంగా చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల వివరాలతో పాటు 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన కార్యక్రమాల పై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని ఏరియా ఆసుపత్రులలో నమోదవుతున్న కేసుల వివరాలను పరిశీలించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మరమ్మతులకు గురైన వీధి దీపాలకు మరమ్మతు చేపట్టాలని, విరిగిన చెత్తకుండీల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రైనేజి లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, త్రాగు నీరు క్లోరినేషన్ చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు, కుప్పం, పలమనేరు,పుంగనూరు,నగరి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## తుడా టవర్స్ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తాం...

### - తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నడిబొడ్డున నిర్మితమవుతున్న తుడా టవర్స్‌ను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం తుడా అధికారులతో కలిసి ఆయన తుడా టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలని సూచించారు. అదేవిధంగా నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం జరగాలన్నారు. తుడా టవర్స్ రైల్వే స్టేషన్ బస్టాండుకు సమీపంలో ఉండడం డిమాండ్ అధికంగా ఉందన్నారు. ఎక్కడ రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, డిఈ బాష, ఏ ఈ షణ్ముగం, కేపిసి కాంట్రాక్టర్ సుశీల్ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.





## యశ్వంత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో ఇటీవల వర్షానికి పలమనేరు రోడ్డులో చెట్టు కూలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మిట్టూరుకు చెందిన యువకుడు యశ్వంత్ కుమార్‌ను బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించడం కోసం రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట తెదేపా నాయకలు వసంత్ కుమార్ ఉన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన గిరిజన గ్రామ ప్రజలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని ఉటురు తండా గిరిజన గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరుపాక్షి సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి బుధవారంనూతన బోరు పైప్ లైన్ ట్రాన్స్ఫార్మర్ ట్యాంక్ ల కు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా గిరిజన గ్రామ ప్రజలు కూటం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి యాదవ్ చైతన్య రాయల్ కృష్ణా నాయక్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రగిరిలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ వేడుకలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులు విజయోత్సవం వేడుకలకు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి కావడంతో తెలుగుదేశం నాయకులు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఎమ్మెల్యే సమక్షంలో టపాకాయలు కాల్చి, భారీ కేకు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ 30 సం"లు తర్వాత చంద్రగిరి కోట మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించిన కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కూటమి పార్టీ గెలిచి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్. గౌస్ బాషా, ఏ జీ బాల, ప్రవీణ్ రాయల్, వి. రమేష్ రెడ్డి,సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, తులసి రెడ్డి,తపసి మురళి రెడ్డి,డిష్ గోపి, కాపు వీధి సునీల్, మంగాపురం భాస్కర్, రాజు రాయల్, మునిరత్నం రాయల్, గ్యాస్ నాగరాజ, టైలర్ శంకర్, హరి, హుస్సేన్, గిరి, బుజ్జి, హరి,కొంగర రాధ, సునీత, వడ్లపూడి రాధ,భూలక్ష్మి, కొంగర సునీల్ బాబు, తులసి రాయల్, వి. శంకర్, వినోద్ రెడ్డి,రామారావు, మనోహర్, జిలాని తదితరులుపాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో

## బంగారమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ శ్రీ బంగారమ్మ జాతర మహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శ్రీ బంగారమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. బాలాజీ రెడ్డి. ఖాదర్. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆ నాయకులా తమ ప్రభుత్వంపై విమర్శలు చేసేది?

### పాశిం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్** ఆ పార్టీ నాయకులు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విమర్శించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంగా కూడ విలువ ల ఇవ్వని పార్టీ ప్రజల కోసం తాము పోరాటం చేస్తున్నట్లు గొప్పలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించునట్లు ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో దళితులు, బలిహీన వర్గాలు ప్రజలు పడిన అగచాట్లు ప్రజలు ఇంకా మరువలేదన్నారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే చూస్తున్నారని గతంలో అంతా స్కామ్‌లతో రాష్ట్రాన్ని కుదేలు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చితిని నుంచి ప్రజలు ఇపుడిపుడే బయట పడుతూ పనులు చేసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని వారేమి చేశారు. ఇపుడు ఏమి జరుగుతున్నాయో చూడాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని అపంపూర్తి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గూడూరు ఒకటవ, రెండవ పట్టణాలను కలిపేందుకు నిర్మిస్తున్న ఆర్‌ఓబిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదే విదంగా పట్టణంలో తాగు నీటి సమస్య పరిష్కారం దిశగా అధికారంలోకి వచ్చింది మొదలు చర్యలు తీసుకుంటూ ఏర్పట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా రెండు పూటలా తాగు నీరు ఇచ్చేందుకు త్వర్యలో అంకురార్పణ చేస్తామన్నారు. పేద ప్రజల కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. రెవెన్యూలో అవకతవకలంటూ చిరకుద్యోగులపై ఆ నాయకులు ప్రతాపం చూపేందుకు ఆరోపణలు చేస్తున్నారని ఎవరు తప్పుచేసినా ఉపేక్షించమని ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుంటారన్నారు. ఇంకా ఈ సమావేవంలో తెలుగుదేవం నాయకులు శీలం కిరణ్‌కుమార్. పులిమి శ్రీనివాసులు, దువ్వూరు రవీంద్రారెడ్డి, ఇశ్రాయేల్‌కుమార్, నరసింహులు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి,వాటంబేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని వైయస్సార్సీపి విద్యార్థి విభాగం పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షురాలు పూజిత రెడ్డి తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఒకేసారి రికార్డ్ స్థాయిలో సుమారు1.30 లక్షల సచివాలయ ఉద్యోగుల పరీక్షలు నిర్వహించారు. తన పాలనలో ఐదేళ్లపాటు ఏ పరీక్షల్లో కూడా పేపర్ లీక్ లు వంటివి జరిగిన సందర్భాలు లేకుండా సమర్థవంతంగా నడిపారు. ఇప్పుడు కూటమి పాలనలో అనేక సందర్భాలలో ప్రశ్నాపత్రాలు వాట్సాప్ లో దర్శనం ఇవ్వడం తాజాగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 11 వేల మందికి సంబంధించిన మార్కులు. ఇంటర్మీడియట్ కి సంబంధించిన మార్కులు తారుమారు అయ్యాయి. ఇది కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇంకోసారి ఇలాంటివి జరిగితే ఎలాంటి ఉద్యమాలు చెయ్యడానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

## సొన్నేపల్లిలో వైభవంగా ముత్యాలమ్మ జాతర



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి గ్రామపంచాయతీ సొన్నేపల్లి గ్రామంలో ముత్యాలమ్మ జాతర గ్రామస్తులు అతి వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ మూలవిరాట్ కు, ఉత్సవ విగ్రహమునకు ఉదయం పంచామృత అభిషేకము, దీప ధూప నైవేద్యములు, పొంగళ్ళు పూజా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రాత్రి మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో గ్రామస్తులు అమ్మవారి ఊరేగింపు నిర్వహించి అన్నదానం చేశారు. గ్రామంలో వెలసిన మిగతా గ్రామదేవతలకు పిండి దీపాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## కూటమి ఏడాది పాలనపై జనసేన మహిళల సంబరాలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల. చంద్రశేఖర్ రావు, మోహన్ అదేశాల మేరకు వాకాడు మండలం జనసేన పార్టీ మండలం అధ్యక్షులు రౌతు. శివ కుమార్ ఆధ్వర్యంలో వాకాడు, కొండాపురం, నెల్లిపూడి, వాలమేడు, కొత్తపాలెం, జువ్విగుంట పంచాయతీ లోని గ్రామలలో కూటమి ప్రభుత్వం గెలిచి సంవత్సరం అయిన సంధార్బంగా జనసేన నాయకులు, వీర మహిళలు గ్రామ లలో ముగ్గులు వేసి పరిపాలన మీద ఆనందాన్ని తెలియజేస్తూ, కూటమి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన మండలం అధ్యక్షులు రౌతు. శివకుమార్, నాయకులు మస్తాన్, గురప్ప, వెంకీ, జైపాల్, దుంపల. నరేష్, శివ, కోటేశ్వరరావు, చంద్ర, రవి, వీరామహిళలు జీవిత, అరుణ, మస్తానమ్మ, కళ్యాణి, సులోచన, తదితరులు ఇంకా పాల్గొన్నారు.

## కొండాపురం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలోని కొం దాపురం సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తనిఖీ చేశారు, సచివాలయంలో ఏపీ ఫైబర్ నెట్ అనేది రావడం లేదు అని ఎంపీడీవో కి కంప్లైంట్ రావడంతో కొండాపురం సచి వాలయానికి వెళ్లి అక్కడ ఉండేటువంటి పంచాయతీ కార్యదర్శి తో వేరొక నెట్ పెట్టుకొని ఈ పేమెంట్స్ ని త్వరితగతిన పూర్తి చేయవల సిందిగా తెలిపారు. ఇంకా సచివాలయంలో ఉండేటువంటి సమస్యలు గురించి తెలుసు కోవడం జరిగినది. గురువారం పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కల్ని నాటాలని పంచాయతీ కార్యదర్శి వారికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుపల్లి గంగమ్మ జాతరలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ గంగమ్మ తల్లి జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, వైకాపాచంద్రగిరి నియోజ కవర్గ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామంలో ఊరేగిం పుగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు , సారెను సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు అనుపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను తీసుకువెళ్లారు. గ్రామంలోకి విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీరిన శ్రీ గంగమ్మ తల్లిని దర్శనం చేసుకుని హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతో మమేకమైన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ జాతరలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, నాయకులు నరహరి రాయల్, బాల మురళి రాయల్, సాంబా రాయల్, నిరంజన్ రెడ్డి, శంకర్ రెడ్డి సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, గ్రామ పెద్దలు, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏడాది కూటమి సుపరిపాలనపై జనసేన పార్టీ సంక్రాంతి సంబరాలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమిపాలన మొదలై ఏడాదైన సందర్భంగా కుప్పం పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ కుప్పం నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వీర మహిళలతో కలిసి సుపరిపాలన మొదలై ఏడాది కావొస్తున్న నేపథ్యంలో కుప్పం పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ సర్కిల్ ఆవరణంలో సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా వీర మహిళలతో రంగవల్లులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెన్నుపోటు పొడిచింది 420 జగన్ రెడ్డే అని రాష్ట్ర ప్రజలకు స్థిరమైన రాజధాని లేకుండా చేసి అభివృద్ధిని దూరం చేశాడని ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ సహకారంతో అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రానికి స్థిరమైన రాజధానిని ఏర్పాటు చేసుకొని సంక్షేమం అభివృద్ధి నినాదంతో సూపర్ సిక్స్ పథకాలను సకాలంలో అమలుపరుస్తూ రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని.. రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా గిరిజన ప్రాంతాలకు సైతం మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారనీ ఇవన్నీ చూసి ఓర్వలేని జగన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు అజ్ఞాతంలోకి వెళ్లిపోతుందని గ్రహించి కేవలం రాజకీయ మనుగడ కోసం ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తూ రౌడీ షీటర్లు గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్తూ కులాలు, మతాల మధ్య చిచ్చు రేపడానికి చూస్తున్నాడని, ఆయన మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి జన్మదినం వేడుకలు బుధవారం శ్రీకాళహస్తి. తొట్టంబేడు. ఏర్పేడు మండలాలలో రెడ్డి వారి గురువారెడ్డి అభిమా నులు. సన్నిహితులు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బండారు పల్లి గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి జన్మదినం సంద ర్భంగా స్వగృహంలో బండారుపల్లి యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రెడ్డి వారి గురవారెడ్డిని శాలువాలతో పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. యు వత నాయకులు నల్లదమ్మి గారి హరి విద్యా కమిటీ వైస్ చైర్మన్ ఎన్ శారద. మోహన్ రెడ్డి. ముద్దు హరికృష్ణ యాదవ్. మాధవ రెడ్డి. ముని కృష్ణ యాదవ్. మండల మహిళా అధ్యక్షురాలు హంస. ముని రామిరెడ్డి ప్రత్యేకంగా రెడ్డివారి గురవారెడ్డిని కలిసి శాలు వాతో సత్కరించి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఏర్పేడు మండలంలో మండలం కేంద్రంలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి జన్మదినః సంద ర్భంగా ఏర్పేడు కూడలి వద్ద భారీ కేక్ ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఏర్పాటులో బ్యానర్లు ఏర్పాటు చేసి బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి గజ పూలమాలలుతో నాయకులు. కార్యకర్తలు భారీగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు పార్టీ సీనియర్ నాయకులు పేరం ధనంజీవన్ నాయుడు కే శివ శంకర్ రెడ్డి ప్రస్తుత పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రమణయ్య పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాచేటి సుబ్రహ్మణ్యం మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మునియ్య మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మురుగన్ సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి ఊటి చంద్రశేఖర్ యాదవ్ డి నాగేశ్వరరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి పార్టీ నాయకులు శివాజీ రెడ్డి మండలం మహిళా అధ్యక్షురాలు హంస రామచంద్ర నాయుడు. సదా శంకర్. నాయుడు. ఎక్స్ సర్పంచ్ జై చంద్ర రెడ్డి. పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి. గౌడుగు ముని రాజయాదవ్. రాంబత్తయ్య. చంద్రారెడ్డి. సుబ్బరామిరెడ్డి. రమణ. బొమ్మినేట్ రమణయ్య. గోపి. సుబ్రహ్మణ్యం యాదవ్. వెంకటయ్య. గోపాల్ రెడ్డి. నిరంజన్. అర్జున్ బాబు. రవి. శ్రీనివాసులు. సుబ్బయాదవ్. తదితరులు నాయకులు కార్యకర్తలుఘ పాల్గొని రెడ్డి వారి గురవారెడ్డిని శాలువాలు పూలమాలతో సత్కరించి జన్మదినం శుభాకాంక్షలు అందజేశారు. సరస్వతి కండ్రిగ గ్రామానికి చెందిన రాంబత్తయ్య ఆధ్వర్యంలో గురవారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేపించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువత నాయకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మన్న సముద్రం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సదా శంకర్ ఆధ్వర్యంలో గురువారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేపించి బాణా సంచా కాల్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు.

## మండల పరిషత్ పరిపాలన అధికారిగా త్రివిక్రమ రావు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారిగా త్రివిక్రమరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బుచ్చి నాయుడు కండ్రిగ మండల పరిషత్ పరిపాలన అధికారిగా పనిచేస్తున్న త్రివిక్రమ రావు సాధారణ బదిలీల్లో భాగంగా సత్యవేడుకు వచ్చారు. ఇక్కడ పరిపాలన అధికారిగా పనిచేయాల్సిన మోతి డిప్యూటేషన్పై జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తూ బుచ్చినాయుడు కండ్రిగకు బదిలీ అయ్యరు. ఈ క్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన త్రివిక్రమరావును వానెలూరు గ్రామ సర్పంచ్ ఆశాలత ఎబినైజర్ సాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

## రాయితీ వేరుశన విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ వేరుశనగ విత్తనా లను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రైతులకు సూచించారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఆర్బీకేలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి 866 కింటాళ్ల కే6 రకం, కొనుగోలు చేసిన ప్రతి రైతు విత్తనా లను సొంత సాగుకు ఉపయోగించాలన్నారు. 30 కేజీల వేరుశెనగ బస్తా 2790 రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ ద్వారా 30 కేజీల బస్తా1674 రూపాయలకు అందిస్తున్నట్లు తెలిపారు. కావున రైతులందరూ ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలకు ముగ్గులు పోటీలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ పీడ విరగడై కూటమి పరిపా లన మొదలై ఏడాది అయిన సందర్భంగా జనసేన ఆధ్వర్యం లో రంగవల్లు పోటీలు నిర్వ హించారు. బుధవారం ఏడాది పూర్తైన సందర్భంగా జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృధి చెందుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కొండాగుంట గ్రామంలో జనసేన గూడూరు మండల అధ్యక్షులు పొలిచెర్ల భాస్కర్ ఆధ్వర్యంలో, కోట మండలం కేశవరంలో వెంకయ్య , కోటయ్య, గురు ఆధ్వర్యంలో,వాకాడు మండలం అధ్యక్షులు రౌతు శివకుమార్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో సంక్రాంతినీ మరిపించేలా మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ గత పాలనలో గాడి తప్పిన రాష్ట్రానికి కూటమి విముక్తిని కలిగించడంతో పాటుగా సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చిన మంచి ప్రభుత్వంగా ప్రజలు కొనియాడుతున్నారని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందేలా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిటిసి మోహన్ జనసేన నాయకులు విజయ్, సాయికిరణ్, మనోజ్, సుమన్, ముత్యాలు, మస్తాన్, వంశీ, సనత్, రవి, గురప్ప, జైపాల్, చంద్రయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకుంటున్న సాంస్కృతిక శోభ











**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను అలరించాయి. శ్రీగో విందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు ఎస్.వి సంగీత, నృత్య కళాశాల వారిచే మంగళధ్వని నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు తిరుపతికి చెందిన డి.శ్రీవాణి చంద్ర బృందం చేపట్టిన నెమలి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ కు చెందిన రాధారమ్య కల్చరల్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో కూచిపూడి నృత్యం చేపట్టారు. బాపట్లకు చెందిన పత్తేపురం గ్రామానికి చెందిన అచ్యుత వాణి అండ్ టీం, ఏలూరుకు చెందిన పార్వతీ రామచంద్రన్ కల్చరల్ టీం, రామచంద్రాపురం మండలానికి చెందిన సీతారామాంజనేయ టీం, తిరుపతికి చెందిన గౌరీశంకర్ టీం, రాజమండ్రికి చెందిన హేమలత టీం, పీటీఎం మండలానికి చెందిన పట్టాభి రామ కోలాట బృందం ఆకట్టుకునేలా లయబద్ధంగా కోలాటం నృత్యం ప్రదర్శించారు. బెంగళూరుకు చెందిన సుప్రేంద్ర బాబు అండ్ టీం, తిరుచానూరుకు చెందిన శ్రీదేవి భూదేవి బృందం, తిరుపతికి చెందిన రిషాణ్వి డ్యాన్స్ అకాడమీ భరత నాట్యం ప్రదర్శించారు. రామచంద్రాపురం మండలానికి చెందిన చంద్రశేఖర్ బృందం చక్కభజన చేపట్టారు.

## వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. బుధవారం చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాలెం గ్రామంలో రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని సమ యాల్లో రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వేరుశనగ విత్త నాలను సద్వినియోగం చేసుకోలని, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అలవాటు చేసుకోవాలని, యాంత్రికరణ ద్వారా సులభంగా పనులు చేయాలన్నారు. సందర్భంగా రైతులకు రాయి తీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. పలువురు రైతులకు 90 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలను, జొన్న గ్రాస్ విత్తనాలను, పశువుల దాణా బస్తాలను పంపిణీ చేశారు. ఉద్యానవన రైతులకు ఏరియా ఎక్స్టెన్షన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు నీటి సరఫరా కోసం నూతన బోరు, మోటారును ప్రారంభించారు. జరిమడుగు గ్రామంలో గంగమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్ర నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి వేణుగోపాల్, స్థానిక నాయకులు రఘు, మోహన్ రాజ్, రాజేంద్ర, కాటమరాజు, కాశి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మానవాళికి హానికరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారులతో బుధవారం కమిష నర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తిరుపతి నగరంలో 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్నటువంటి ప్లాస్టిక్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించామని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా గుడ్డ, జ్యూట్ బ్యాగులను, ఇతర రీసైక్లబుల్ ఐటమ్స్ ని వాడుకునే విధంగా, ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు అందరూ పూర్తి స్థాయిలో పాల్గొనాలని అన్నారు. ఈ ప్లాస్టిక్ బీట్ - ప్లాస్టిక్ పొల్యూషన్ ని మూడు నెలల్లో తిరుపతిలో పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించా లని అధికారులను ఆదేశించారు. అలాగే నగరం లో ఉన్నటువంటి దుకాణదారులు, పెద్దపెద్దమాల్స్ యజమానులు అందరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరిం టెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ముని సిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీ సర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, వివిధ సంస్థల వ్యాపారులు పాల్గొన్నారు.



## పండగ కాదు ఈ ప్రభుత్వం సుద్ద దండగ

### - వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో ఎంపీలు మిథున్ రెడ్డి, మద్దిల గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మోస పూరిత హామీలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల కేంద్రంలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ, మిథున్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాచలం సర్వేపల్లి రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈరోజు ప్రజలకు పండగ దినమని కూటమి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఏద్దేవా చేశారు. ఇది పండగ చేసే ప్రభుత్వం కాదని సుద్ద దండగ ప్రభుత్వం అని ప్రజలు అనుకొంటున్నారని ఎంపీ అన్నారు. కూటమి ఇచ్చిన మోసపూరిత హామీలు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని దావానంలా దహిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అక్రమ కేసులతో వైసీపీ కార్యకర్తలని, నాయకులని వేదిస్తున్నారని, ఇలాంటి ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ వైఫల్యాలపై ఇలాంటి నిరసన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.






## బంగారమ్మ దేవతకు సారే సమర్పించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ బంగారమ్మ జాతర ఊరేగింపు సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బంగారమ్మకు సారెని సమర్పించి. బంగారమ్మ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116